# నిర్భాగ్యుడు



పెద్దలు ఆర్జించిపెట్టిన విశాల కాకతీయ సామ్రాజ్యాన్ని ప్రతాపరుద్రుడు సుభిక్షంగా ఏలుతున్న రోజులవి.

నాల్గువైపులా విస్తరించిన సామ్రాజ్యం. దానికి ముఖ్యపట్టణం ఓరుగల్లు రాజధాని పటిష్ఠతపై రాజ్యబలం ఆధారపడి ఉంటుంది. అట్టి నగరాన్ని నిర్మించటంలో కొమ్ములుతిరిగిన కాకతీయ సామ్రాజ్యాధినేతలు ఏమీ లోపం చెయ్యలేదు. నగరంచుట్టూ ఏడు ప్రాకారాలు, ప్రాకారంప్రక్క అగాధమైన కందకం. ప్రాకా

రాలను చేరటమే కష్టం. సైనికులకు తెలిసిన అనేక రహస్యమార్గాలున్నాయి. వాటికి చెరొక ప్రక్క శాఖోపశాఖలతో విలసిల్లే ముళ్లచెట్లు. ఎవరైనా ఆ త్రోవలలో చిక్కుకున్నారా, చక్కగా యముణ్ణి చేరుకోవటంతప్ప చేయగలిగిందేమీ ఉండదు. ప్రజలు నడవడానికి రహదార్లు ఉన్నాయి. యుద్ధసమయాల్లో అవి కాపలా కాయబడతాయి.

పనులనుపట్టి కులాలు. నగరంలో కులానికొక పేట. పేటలో అనేక వీధులు. విశాల హర్మ్యాలు. చీకూ, చింతా లేని ప్రజలు. పనులలో లీనమయిన జనులు.

శిల్పుల కొక వీధి. అది శిల్పవీధి. అక్కడంతా శిల్పులే. ఆ వీధిలో ప్రవేశించడానికి మొదట అక్కడున్న శిల్పదేవతకు మ్రొక్కటం ఆ ప్రజల అలవాటు. ఆ వాడలో పిన్నలు మొదలు పెద్దల వరకూ ఉలులను, సుత్తులను హస్తాల్లో బంధించినవారే. ఉలుల శబ్దం వినబడని క్షణం ఒక్కటైనా ఉండదు.

శిల్పి రంగరాజుది వాడకు చివరనున్న ఒక చిన్న యిల్లు. రంగరాజు పెద్దపేరు కలవాడు. పేరు నాలుగక్షరాలే అయినా పేరు వెనుకనున్న గౌరవం సహస్రాక్షరాల విలువ కలది. అతనికి కొడుకువల్ల కొంత పేరు వచ్చింది. కొడుకు వల్ల తండ్రికి పేరురావటం సహజమే కదా! కాని రంగరాజుకున్న పేరులో మూడవవంతు స్వామి వల్ల కలిగినదే. దానికి కారణం స్వామి ప్రతిభ. వేణుగానంలో అతనికి కల ప్రావీణ్యం.

ఏదో పండగరోజు వచ్చింది. ఆ రోజు నగరంలో అనేక రంగాల్లో పోటీలు జరిగాయి. మూలమూలలనుంచీ వచ్చి అనేకులు పాల్గొన్నారు.

అగ్రాసనం రుద్రునిది. పిదప న్యాయ నిర్ణేతలు. ఆ దిగువ రాజపరివారం. చుట్టూ ప్రజ. ఒకవైపు పోటీదారులు. ఒకచో స్త్రీలు, పిన్నలు, వృద్ధులు. ఒకవైపు ఏడుగురు రాణులు. సంతు లేమిచే ఏడుగురిని కట్టుకున్నాడు రాజు. ఇంకా పదునాల్గురు ఉంపుడుకత్తెలున్నారట! వారిలో మాచల ఒకతె. ఆమెపై రాజుకు త్రిమకుటంపైనకంటె ఎక్కువ మక్కువ. ఆమె అంతటి అందంకలది. ఆమెకు రాణులకు జరుగవలసిన మర్యాదలన్నీ జరుగుతున్నాయి. అందుకే ఆమె రాణులమధ్య ఆసీనురాలయింది. మొత్తం రాజుకు ఇరువదిఒక్కమంది స్త్రీలు. నీతి ఆయన్నేం చేయకలదు? దానికి ఇక్కని చూస్తే భయం వెయ్యదూ?

అనేక పోటీలు జరిగినపిదప జరిగిన పోటీ వేణుగానం. పోటీదారులు మొత్తం పాతికమంది. ఒక్కొక్కరికి మూడు నిమిషాల సమయం. పోటీదార్లలో ఒకడు స్వామి. అతను అసమాన ప్రతిభతో గానం చేశాడు. అలనాటి గోపాలుణ్ణి తలపింప చేశాడు. ప్రజలంతా గోపికలే అయ్యారు. వారి శిరఃకంపనం వేణుగానంతో లయలు కలిపింది. ఒసగబడినది పిసరంతకాలమే అయినా

*ప్రేమించనివాడు త్యాగం చేయలేడు. కనుకనే ప్రేమ విఫలమైనా జీవితం సఫలం అవుతుంది. ఆ త్యాగమూ నిరర్థకం కావడం కద్దు జీవితమే అంత అని సరిపెట్టు కొనడం సాధ్యమా?*

పెద్దలను సైతం ముగ్ధులను చేశాడు స్వామి. అతనికి ప్రభుత్వ బహుమతి, రాజుగారి కంఠభూష, పది ఎకరముల ఈనాము, పది లక్షల మంది పొగడ్తలు, ఒక కలకంఠి చిన్నారి హృదయమూ లభించాయి.

ఆ కలకంఠి మీనాక్షి. పొగసుదనాల ఇంతి. ముగ్ధమోహన. కన్నియ. మంత్రి కూతురు.

విక్రముడు సర్వసైన్యాధిపతి త్రిధాగ్ర పరాక్రముడు. శంకరుని అనుగ్రహంతో మరల బ్రతికిన మన్మథరూపుడు. పడతుల మనస్సులను అపహరించు వెన్నదొంగ.

అతనికి నిర్ణయింపబడ్డ కన్నె, మంత్రి కూతురు. అందరి ఆమోదం పొంది జరుగబోతున్న వివాహమది.

ఆమె పేరు సుహాసిని. సుహాసిని కూడా విక్రముణ్ణి కాదనటానికి కారణం కనపడలేదు మొదట్లో. కాని ఇప్పుడు స్వామిని చూసిన దగ్గరినుంచి అతనినే తన స్వామిగా వరించ నిశ్చయించింది. తండ్రి తన కోరిక కాదనడన్న నమ్మకం ఉంది.

వసంతం వచ్చింది. రవ్వంత సిగ్గు సంతరించుకొన్న కొత్త పెళ్లికూతురులా వచ్చింది. వసంతం రావటమంటే సామాన్యమా? వచ్చింది తిన్నగా ఉంటుందా? అనేక హృదయ వ్యథలను పెళ్లగిక్కించదూ? ఎన్ని మమతలను, అనుభూతులను నింపుతుందని!

ఎటు చూసినా పచ్చని పైర్లు. చల్లని పిల్లగాలులు. మనస్సులలో అనేక యోచనలు. యోజనాల దూరాన్నున్నవాటి నందుకోవాలన్న కాంక్షలు. కాంక్షల దీర్చుకోవడానికి ప్రయత్నాలు. ఒకటేమిటి? అనేకరకాలు.

ఇంత సందడిగానూ వచ్చింది వసంతం, సుహాసను పలకరించిపోదామని. సుహా మనస్సు ఎన్నో చెప్పింది. వసంతం సుహా హృదయంలో ఎన్నో మధురానుభూతులను నింపింది.

ఆ ఊరి ప్రజలకు ప్రతి రవివారమూ వాహ్యాళికి పోవడం అలవాటు. సుహా ఆ రోజు ఒంటరిగా బయలుదేరి, అక్కడకు చేరింది. ఆమె ఎవ్వరితోనూ మాటాడలేదు మనసు ఎన్నో ఊహిస్తూంది

సూర్యుడు పశ్చిమాంబుధిలో మునిగిపోతున్నాడు. రక్షించటానికి ఎవరూ లేరు. తీక్ష్ణ కిరణాలతో ఎలుగెత్తి పిలిచినా పలికిన పాపాన ఒక్కరూ పోలేదు. కోపం తెచ్చుకొని, ఉడికిపోయి ఎర్రగా అయ్యాడు. చేసేదిలేక సాగరంలో పూర్తిగా మునిగిపోయాడు.

'రాజు'

ఇప్పటికి అక్కడ మిగిలింది ఒక్క సుహాసినే. ఆమెకు వేణుగానం వినిపించింది. ఆమె అటూ ఇటూ చూసింది. స్వామి దూరంగా ఎక్కడో కూర్చుని వేణువు ఊదుతున్నాడు. ఆమె పరవశం చెంది నెమ్మదిగా అతన్ని చేరింది. అతడు వేణువు ఊదటం మానేశాడు. మంత్రి కూతురును చూచి నమస్కారం చేశాడు. ఆమె ప్రత్యభివాదనం చేసింది.

"పేదవాణ్ణి. పెద్దల నభిమానించాలి" అన్నాడు.

"తక్కువ చెప్పుకోవటం ఎక్కువవాళ్లక అలవాటు." ఇది సుహాసిని జవాబు.

"తమ ఆదరం నాకీ మర్యాద నంటకడతోంది" అన్నాడు స్వామి.

తరువాత వాళ్లు ఎన్నో అనుకొన్నారు.

"మరి సెలవు." చివరికి స్వామి అన్నాడు.

ఆమెకు భయం కలిగింది. రాత్రిపూట తోడులేక ఇంటికి పోవటం, ఒంటినిండా నగలతో......మంచిదికాదని ఆమెకు తోచింది.

"ఒక అబలను ఒంటరిగా వదలి...." దరహాస వదనారవిందంతో సుహా అన్న మాటలు.

స్వామికి తప్పలేదు. ఆమెను ఇంటికి చేర్చాడు. దాసి మణి దీపంతో ఎదురువచ్చింది. సుహా కుడి కన్నుతో సైగ చేసింది. అది ఎంతగా అదిరిందని!

దాసికి కొంత అర్థమయింది. కొంత కాలేదు. విక్రముడు దాని మదిలో మెదిలాడు. అది స్వామిని పరకాయించి చూసింది. వాడు....రంగరాజు కొడుకు

దాసి ఆహ్వానించింది స్వామి ఒక విశాలమైన హాలులో మెత్తని ఆసనంమీద ఆసీనుడైనాడు. రకరకాలైన అనేక ఫలహారాలను వెండిపళ్లెంలో పెట్టి తెచ్చి, అతని ముందుంచిన దొక పరిచారిక. మొదట స్వామి మొహమాటపడ్డాడు. కాని సుహా చెప్పినపిదప తినక తప్పలేదు

అతడు ఎదార్తాలన కలకలేదు. ప్రొద్దుట నుంచి పనిచేసి అలసిపోయిన శరీరానికి శక్తినివ్వడానికి, కడుపు ఆహారాన్ని కోరింది! సువాసనలున్న నాసికకు వాసనచూసి, మెచ్చుకొంది. రుచి చూసిన నాలికకు నదర బది కాలేదు. సర్వేంద్రియాలు భాషి అయింది

రెండుమూరాల ఓడిపోయినా మరల వండెత్తివచ్చిన సిగ్గుమాలిన తారకలకు గట్టిగా బుద్ధిచెప్పాలన్న విషయంపై ప్రసంగించడానికి, విక్రముడు మంత్రిగారింటికి వచ్చి అప్పటికి నాలుగుగంటలైనది. సంభాషణ ముగిసింది. వచ్చినదారిని పోని విక్రముడు సుహాసినిని పలకరించిపోదామని ఆమె గదివద్దకు వచ్చాడు. లోపలనుంచి వినవస్తున్న పురుషకంఠం అతని

కాళ్లను బంధించింది.

విక్రముడు పరదా కొంత తొలగించిచూశాడు. వాడు.... ఆరోజు పోటీలో బహుమతి నందు కొన్నవాడు. గోపాలుడంతటివాడు. సుహా రాధ కాలేదుకదా! ఏమో! చంచల చిత్తులు, స్త్రీలు! ఆ కుర్రవాడు తనకంటె గొప్పవాడా? అందం లోనా? పరాక్రమంలోనా?

అతనికి కొద్దిగ అసూయ జనించింది. అయినా కాస్త పెద్దతరహావాడు. కళాకారుని మంత్రి కూతురు అభినందిస్తున్నదని సరిపెట్టుకొన్నాడు. మరొకమారు కలియవచ్చునని గృహోన్ముఖు డైనాడు.

స్వామి, సుహా వద్ద సెలవు గైకొని ఇంటి కరిగాడు.

నాటినుంచి వాళ్లిద్దరూ అనేక స్థలాలలో కలుసుకొన్నారు. హృదయాలను విప్పి మాట్లాడు కొన్నారు. విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచు కొన్నారు.

* * *

సుహాకు, విక్రమునికి పెళ్లి నిశ్చయమైనది. వధువు తనే అన్నట్లు ప్రవర్తించారు మంత్రి గారు. దీనికి సుహా అనేక ప్రతిబంధకాలు కల్పించినా, ఇష్టంలేదని తెల్పినా, హృదయం ద్రవించేటట్లు విలపించినా ఆయన లెక్క చెయ్యలేదు. నిశ్చయమైనది జరిగి తీరవలసినదే నన్నది ఆయనగారి సిద్ధాంతం.

తాను స్వామిని వరించినట్లు తామె తెల్ప లేదు. చెపితే అతన్నేం చేస్తారో నన్న భయమే అందుకు కారణం.

పెళ్లి రెండు రోజులుంది. విక్రముడు ఊరంతా తానై, కనపడిన ప్రతివారినీ ఆహ్వానించాడు. అతనికి సంతోషం పట్టరానిదిగా ఉంది.

ఈలోగా స్వామికి కబురు వెళ్లింది.

ఒకరాత్రి చెలికత్తె ఒకతె ద్వారా తన పరిస్థితి తెలియజేసింది సుహా. స్వామికి కర్తవ్యం అవగాహన కాలేదు.

మరురాత్రి మరొక కబురు. పన్రెండు గంటల సమయానికి తాను దుర్గగుడికి వస్తాననీ, అతనక్కడికి అప్పటికి వచ్చి ఉంటే కలిసి దూరంగా పారిపోయి పరిణయం చేసుకో వచ్చుననీ.... సుహా కబురంపింది.

స్వామి కాస్త జంకాడు. కాని మార్గం లేదు. వెళ్లిపోవడానికే నిశ్చయించుకున్నాడు.

కబురు మోసిన దానికి ఒక విలువైన రత్నాల హారమిచ్చింది సుహా. అది అంతకుముం దెప్పుడూ అట్టి పనులు చేసినది కాదు. దానికి విక్రముడు తెలుసు. ఒక దుర్బుద్ధి దానికి కలిగింది. ఒక చిన్న రహస్య కార్యాన్ని నెరపినందుకు మంత్రి కూతురు, ఆడది, అంత విలువైన కానుక ఇచ్చింది. ఈ విషయం, తనకు ఎంతో ఉపయోగకరమైనది వింటే విక్రము డెంత పెద్ద కానుక నిస్తాడో నన్నది దాని ఆశ.

దుర్బుద్ధి మనస్సును కెలికి నెమ్మదిగా వక్రమార్గంలోనికి ద్రింపింది. వార్త విక్రమునికి చేరింది.

విక్రముడు అగ్గిమీద గుగ్గిలం అయ్యాడు. మింటి కెగిశాడు. పళ్లు పటపటా కొరికాడు.

ఇద్దరు ఉక్కుముక్కల్లాంటి భటుల్ని తీసుకుని అశ్వారూఢుడై బయలుదేరాడు. ఆ భటులకు ఎక్కడకు వెళ్లాలో, ఏమి చేయాలో తెలియదు. అతడిని అనుసరించటం ఒక్కటే వారికి తెలిసినది.

సరిగా పన్రెండు గంటలకు, సుహా దుర్గ గుడికి వచ్చినది. అప్పటికే స్వామి వచ్చి ఉన్నాడు. దుర్గకు నమస్కరించి వాళ్లు బయలుదేరారు. నగరాన్ని అధిగమించటం వాళ్లు మొదట చేయ దలచిన పని.

విక్రముడు రంగంలోనికి దుమికాడు. పట్ట రాని ఆగ్రహంతో స్వామి ఒళ్లు హూనంచేశాడు. కాళ్లూ, చేతులూ కట్టి గుర్రంమీద పడేశాడు.

అప్పటికే భటులు సుహాను బంధించారు.

తిన్నగా మంత్రి హర్మ్యానికి వెళ్లి, సుహాను అప్పగించి, జరిగినదంతా విన్నవించాడు విక్రముడు. మంత్రి కూతురు చేసిన పనికి చాలా సిగ్గుపడ్డాడు. ఆమె తరఫున తనే క్షమాభిక్ష కోరుకున్నాడు.

అక్కడినుండి తన ఇంటికి వెళ్లి, ఒక చీకటి గదిలో స్వామిని బంధించి, కాపలా ఉంచి, ఒక ఘనకార్యాన్ని చేశానన్న తృప్తితో, హాయిగా నిద్రపోయాడు విక్రముడు.

తెల్లవారింది.

విచారణ ప్రారంభమైనది.

రంగరాజుకు కబురు వచ్చింది.

అతని భార్య మొత్తుకుంది. అమ్మలక్కలకు అసలు విషయం తెలిసింది. ఊరంతా ప్రాకింది. జనం గుమిగూడారు.

ఒకసారి జరిగిన నేరం తిరిగి జరగకుండా ఉండాలంటే నేరస్తులను కఠినంగా శిక్షించటం ఒక్కటే మార్గం అని వారు తలచేవారు.

పెళ్లి నిశ్చయమైన ఒక పిల్లను తీసుకుని పరారి కావటానికి ప్రయత్నించటం మహాపరాధం, యావజ్జీవిత కారాగారవాసమే దానికి శిక్ష అని తీర్పు చెప్పారు న్యాయాధికారులు.

ఎవ్వరికీ ఏమి చేయడానికీ తోచలేదు. అంతా విచిత్రంగా, ఇలా జరిగింది.

పెళ్లిమాత్రం ఆగలేదు. ఏమీ జరగనట్లే వైభవోపేతంగా జరిగింది.

* * *

స్వామిని ఒక ప్రత్యేకమైన గదిలో ఉంచారు. అతడికి బాహ్య ప్రపంచంతో ఏమీ సంబంధం లేదు. తల్లితండ్రులు గుర్తుకు వచ్చినపుడు మాత్రం అతని హృదయం కలుక్కుమనేది. సుహా జ్ఞాపకంతో ఎద మూగగా మూల్గేది.


అతడికి ప్రతిరోజూ వెంకడనబడేవాడు భోజనం తెచ్చేవాడు. వెంకడిది కాస్త మంచి హృదయం. ఒక యువకుని జీవితం ఇలాగు గడవడం అతనికి చాల బాధ జనింపచేసింది. రోజూ మంచి చెడ్డలు కనుక్కొంటూండేవాడు.

స్వామి వేణుగానంలో ప్రవీణుడని వెంకడికి తెలుసు. వాడొక వేణువును స్వామికిచ్చాడు.

వేణుగానంతో స్వామికి కొంత దుఃఖోపశమనం కలిగేది. అర్ధరాత్రి, అంతా ఆదమరచి నిద్రపోతున్న సమయంలో అతడు వేణువు నాలపించేవాడు. అది అలా గాలిలో తేలి, తేలి సుహా కర్ణాల్లో గింగురుమనేది. ఆమె మనస్సు చివుక్కుమనేది.

హఠాత్తుగా తురకలు దాడిచేశారు. మహా సైన్య వాహిని ఓరుగల్లు రాజ్యంపై ప్రవహించింది. ఆనకట్ట కట్టే స్థితిలో ఆంధ్ర సైన్యం లేదు.

సైన్యం చాలలేదు. దేశంలోని యువకు లందరకూ మెలకువలు నేర్పి సైనికులుగా



ఏకాంతం

చిత్రం—బి. శశి (పేటపెద్దపాళెం)

తయారుచేసినా సైన్యం సరిపడలేదు. కారాగారంలోని బందీలకు కూడ సైనిక శిక్షణ ఇచ్చి, గొప్ప సైనికులుగ తయారుచేశారు.

స్వామి ఆరితేరిన అశ్వికుడైనాడు. కత్తి యుద్ధంలో ఆరితేరాడు.

యుద్ధం భయంకరంగా ఆరంభమైనది. రెండు సైన్యాలూ ప్రాణాలకు తెగించి పోరు సాగించాయి. ఎంతోమంది, ఇరు సైన్యాల లోనివారూ కూలిపోయారు. అనేకులు క్షతగాత్రులైనారు. పీనుగుల పెంటలతో రణరంగం శ్మశానభూమిగా తయారైనది.

నెలరోజులు భయంకరంగా సాగినది యుద్ధం. ఆంధ్ర సైన్యం చాల నశించినది. విజయం చేకూరుతుందన్న ధైర్యం నశించింది.

విక్రమునిలో పట్టుదల ఎక్కువైనది. ఆరోజు అతడు సైన్యాన్ని పెక్కుదళాలుగా విభజించి, ఒక్కొక్క దళానికి ఒక్కొక్క నాయకు

## రాగరంజితం

( 44 వ పేజీ తరువాయి)

లేపోయింది. చిన్నమరెడ్డి రెచ్చిపోయాడు. ఎంత పెద్ద కడుపుతీపి పెద్దది నాయనా! పైగా, ఆమె ఆ ఇంటి మహాలక్ష్మి అయె! ఏమీ మాట్లాడలేకపోయాడు. ఏడుపు ఎగ్గొట్టు కొస్తూంది. రెండు కండ్లూ రెండు కుండల్లై చిల్లులు పడి చిందడానికి సిద్ధంగా ఉన్నాయి. పాపం! అప్పటి ఆయన అవస్థ చూస్తే గుండె చెరువవుతుంది. 'ఏ పో! నా కంట పడకుండా వెళ్ళిపో! నాకు బిడ్డలే లేరనుకుంటాను' అని ఎట్లో అనగలిగాడు. ఆ మీదట ఒక్క క్షణం అక్కడ నిలబడలేక పైగుడ్డ భుజాన వేసుకొని పోబోయి, మరం ఒక్కక్షణం నిలబడి 'ఉత్త చేతులతో పోయి ఏం చేస్తావు? నీకు కావలసినంత రొక్కం తీసుకొని పో!' అంటూ తాళాల గుత్తి విసిరి సునంద పాదాలవద్ద పార వేసి వెళ్ళిపోయాడు. ఆమె తల్లి ఒక్కపక్క లబో దిబో అని మొత్తుకుంటూంది. మేమంతా నివ్వెరపోయి చూస్తున్నాము. ఇంత జరిగినా, ఆ అది కూతురు చలించలేదు. పల్లెత్తు మాట ఐనను పలక్కుండా తాళాల గుత్తిని తీసుకొని ఇంటిలోని కెళ్ళింది. మరం అయిదు నిమిషాలవుగానే తిరిగివచ్చి, తాళాల గుత్తిని అక్కడే వదేసి, ఒక్క క్షణం నిలబడి అందరిని కలయ చూసింది. ఎవరినోటా మాట లేదు. కొయ్య బొమ్మల్లా కూర్చుని చూస్తుంటే తాను వెళ్ళిపోయింది, ఆ శిల్పి వెంట కట్టుకొని. అంతే నాయనా! ఆ పొద్దుమండి చిన్నమరెడ్డి పైకి లేవలేదు. ఆ గుడి అట్లా పాడు కొట్టు కొంటూంది."

"అది సరేకాని కూతురు వెళ్ళిపోయిందని చిన్నమరెడ్డి అంటే దిగులు పడిపోయాడనుకుందాం. ఊళ్ళో వాళ్ళే మయ్యారయ్యా? ఆ గుళ్ళో విగ్రహ ప్రతిష్ఠ చేసేసి పూజా పునస్కారాలు జరిపించరాదూ!" అని అడిగితే "బాగుందయ్యా నీ చదువు! భారతమంతా విని దుర్యోధనుడు చేసిన తప్పేమిటంటే ఏం చెప్పను? ఆ అమ్మి ఎవడో కులగోత్రాలు లేనివాడితో లేచిపోలా! అహా.....లేచిపోయిందా, లేదా? మేం మాత్రం సిగ్గును కులంతో ఉంటామా! సిగ్గు కట్టించిన గుళ్ళో అడుగు పెట్టతామా?" అంటూ ఒక అడుగువేసి అంత లోనే నిలబడి, "ఇప్పుడేమో ఈ కుర్ర కుంకలంతా చేరి ఏదో సంఘమంటూ పెట్టారు. వికృతేదో ఉద్ధరిస్తారట ఈ గుడిని! అది కూడ చూడమూ!" అంటూ రుస రుసలాడుతూ వెళ్ళి పోతాడు.

ఇలా తాను ఊళ్ళు వెదకి ఆనంద్‌తో కలిసి ఓ మూడు నెలలపాటు అంతా, ఎల్లోరా శిల్పాలు, హంపీ క్షేత్రాన్ని చూపింది సునంద. ఆమీదట తిరుపతి చేరి ఓ ముచ్చటయిన మేడ కట్టించుకొని అక్కడే స్థిరపడిపోయింది.

* * * *

అలసి సొలసిన శరీరాన్ని అలా పరుపు చుట్ట మీద పారేసి, మనస్సు అలా గతంలోకి గిరికీలు కొట్టి తిరిగి వచ్చేసరికి, చెమటతో ముద్దయి శరీరం గడగడలాడిపోతూంది. కాస్సేపు తటపటాయించి మనస్సు కళ్ళెంలా పడి వున్న తనువులో కాలు పెట్టేసరికి వాడిన పైరుకు తడిచేసినట్లు సునందలో కాస్త చైతన్యం కలిగింది. గదిలో ఏవో అస్పష్టమైన గుసగుసలు, మర్మరోదనలు! కాస్సేపు పరకాయించి చూసింది. తన్ను ఎంతగానో ప్రేమించి, కంటికి రెప్పగా కాపాడి పెంచి పెద్దచేసిన తల్లి తండ్రులు 'అమ్మా!' అని పరితపిస్తూ ఎదుట నిలబడి ఉన్నారు. ఊళ్ళోవాళ్ళందరూ 'ఛీఛీ! ఎవరో దారినపోయే వాడితో లేచిపోయి, కులానికి పరువు ప్రతిష్ఠ లేకుండా చేసింది. అలాంటి ఆడది చస్తే మాత్రం ఏం?' అని దెప్పి పొడుస్తున్నారు. 'నిజమే. తాను చస్తే మాత్రం ఏం?'

"ఎందుకు చావాలి?" అంతరాత్మ ప్రశ్న.

"ఎందుకు బ్రతకాలి?" తన ప్రతి ప్రశ్న.

"ఆనందించడంకోసం!"

"అది అంత్యమై పోయిందిగా?"

"అని ఎలా అనుకుంటావు?"

"దేనికంటే నిదర్శన మేమి కావాలి? పుట్టి పెరిగిన ఊరు, కనిపెంచిన తల్లిదండ్రులు: బంధువు లందర్నీ వదలుకొన్నాను. గత రెండేండ్లుగ అతనితో ఓ మానసికమైన మార్పు తేవడానికి ప్రయత్నిస్తున్నాను. కానీ ఆయన చిక్కినట్లే, దక్కినట్లే దూరమైపోతున్నారు. నా ఆశలు అడియాసలైనాయి."

"ఆశ చెడ్డది!"

"ఆశ లేకపోతే బ్రతుకే లేదు!"

"ఓర్పు లేకపోతే కూడ బ్రతుకులేదు."

"రెండేండ్లుగా నా ఓర్పును పరీక్షించు కొన్నాను."

"కాని ఇప్పు డాయన పోటీకై ప్రయత్నిస్తున్నారు."

"నిజమే! ఈనాడు ఆంధ్రావనిలో పోటీ, తరువాత అఖిల భారతదేశంలో పోటీ, ఆమీదట అంతర్జాతీయ పోటీ! ఎల్లకాలం ఇలాంటి పోటీలతో పడలేను బాబూ! నే చస్తాను."

"చచ్చి సాధించేందేమీ లేదు."

"బ్రతికి బాగుపడేదేమి మాత్ర మేముంది?"

## నిర్భాగ్యుడు

నేర్పరచాడు. ఇంకా ఎక్కు కట్టుదిట్టాలు చేశాడు. వీరోచితంగా ఉపన్యసించాడు. ఆంధ్ర వీరుల అమర చరిత్రను సైన్యానికి బోధించాడు. వాళ్ల అడుగుజాడల్లో జీవితాలను ధన్యం చేసుకోవాలన్నాడు. గెలిచి తీరాలన్నాడు. స్వామి ఈ మాటలను వినలేదు. ముభావంగా, పరధ్యానంగా ఉన్నాడు.

...రోజుకూడా ప్రతిరోజువలెనే యుద్ధం ...గింది. ఆంధ్ర సైన్యం విజృంభించి నది. ఎక్కడ చూసినా విక్రముడే. అవక్ర విక్రమంతో, త్రిధాగ్రపరాక్రముడై ఎదిరి సైన్యాలను చీల్చి చెండాడాడు.

అతన్ని నిష్క్రమింపచేయాలని తురకలు పెద్ద ఎత్తుగడ వేశారు. పాతికమంది తురక వీరులు విక్రముని అశ్వాన్ని చుట్టుముట్టారు.

వారందరిని విక్రముడు ఒక్కడూ ఎదిరించలేక పోయాడు. అయినా ధైర్యాన్ని కోలుపోక పోరు సాగించాడు.

స్వామి అతని పరిస్థితి చూశాడు. అతని హృదయంలో సుహా మెదిలింది. ఆమె పసుపు, కుంకుమలు మదిలో కదిలాయి.

అతడు ఏమాత్రమూ ఆలస్యం చేయలేదు. మెరుపువలె విక్రముణ్ణి చేరాడు. విక్రముడి గుండెల్లో గుచ్చుకోబోయిన కరవాలానికి తన కత్తి అడ్డుపెట్టాడు. అదే సమయంలో రెండు కత్తులు రెండు వైపులనుంచి అతడి డొక్కలో దూరాయి. రక్తం వెల్లువై పారింది. అప్పటికి విక్రముడు ఆ ప్రదేశాన్ని వీడి పోయాడు. తురకలకు పట్టరాని కోపం వచ్చింది. ఒక కసాయివాడు, నేలమీద ఒరిగిపోయిన స్వామి శిరస్సును రెండుగా ఖండించాడు. రక్తం విరజిమ్మింది. ఆ శవాన్ని కాలితో తన్నారు. దానిపై ఉమిశారు. ఇంకా ఎన్నో క్రూరకృత్యాలు కావించారు. ఎందరి కాళ్లక్రింద పడి అది నలిగి పోయినదో!

తన ప్రాణం రక్షించిన వీరుణ్ణి ఉపలక్షించడానికి విక్రముడు యుద్ధం ముగిసిన పిదప ఆ ప్రదేశానికి వచ్చాడు. అక్కడ అనేక శవాలున్నాయి. అందులో సహృదయుణ్ణి, జీవిత దాతను కనుగొనటం అతడికి సాధ్యం కాలేదు. కృతజ్ఞతాపూర్వకంగా రెండు కన్నీటిబొట్లు వదలటం తప్ప అతడు చేయగలిగినదేమీ లేకపోయినది.

ఆ శవాన్ని ఎవరూ దహనం చేయలేదు. నక్కలు ఆహారంగా ఉపయోగించుకొన్నాయి. పురుగులు నివాసమేర్పరచుకొన్నాయి. గుడ్లగూబలు చుట్టూ చేరి భయంకరంగా అరిచాయి.

భగవంతుడు ఆవిధంగా ఒక ఆట ఆడుకున్నాడు.

ఒక నిర్భాగ్యుని జీవితం ఆవిధంగా ముగిసింది. అతని ఉసురే ఆ సామ్రాజ్యాన్ని కొట్టింది. అందుకే తురకల వశమై పోయినది. ★